

వెలిమినేడులో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యును సన్మానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# సీఎం కేసీఆర్‌తోనే ఆలయాలకు పునర్వైభవం

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్‌తోనే ఆలయాలు పునర్వైభవం సంతరించుకున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వెలిమినేడులో ఆంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చైర్మన్ బొంత రామకృష్టారెడ్డితో పాటు డైరెక్టర్లకు నియామకపు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఆలయాల పరిశీలకురాలు ఎం.వెంకటలక్ష్మి, మేనేజర్ అంబటి నాగిరెడ్డి, వెలిమినేడు ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారం భిక్షపతి, నాయకులు కొలను వెంకటేశం, ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, రాజకొండ కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, రత్నం నర్సింహ, కొలను సతీశ్, కోయగూర నర్సింహ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

మండలంలోని పేరేపల్లికి చెందిన ఆనగంటి నర్సింహ, ఐతరాజు పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గంగపురం నర్సింహాగౌడ్‌ను పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు.

# దుబ్బకాల్వ-కొరటికల్ మధ్య హైలెవల్ బ్రిడ్జి

**రూ.4.4 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**

- మరో మునుగోడు ఉప ఎన్నికల హామీ అమలు
- నెరవేరనున్న రెండు గ్రామాల దశాబ్దాల కల
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



దుబ్బకాల్వ-కొరటికల్ మధ్య బ్రిడ్జి నిర్మించనున్న ప్రాంతం

మునుగోడు, అక్టోబర్ 8 : మండలంలోని దుబ్బకాల్వ-కొరటికల్ గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే వాగు ఉధృతంగా ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది కలిగేది. రైతులు పొలాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడేవారు. వాగుపై బ్రిడ్జి నిర్మించాలంటూ ఈ ప్రాంత ప్రజలు ఉమ్మడి రాష్ట్రంలో పాలకులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపానపోలేదు. కానీ మునుగోడు ఉప ఎన్నికలో ఈ గ్రామాల్లో పర్యటించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విషయాన్ని జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఉప ఎన్నిక ఫలితం తర్వాత మునుగోడు మండలానికి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దుబ్బకాల్వ-కొరటికల్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం గురించి సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి తెలియజేసి నిధులు మంజూరు చేయించారు. వాగుపైన 4/2 కి.మీ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.4 కోట్లు మంజూరయ్యాయి. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల మధ్య రాకపోకలు సాఫీగా సాగనున్నాయి.

## అభివృద్ధి పథంలో మునుగోడు...

ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు దాదాపు పూర్తయ్యాయి. బీటీ రోడ్ల పనులు జరుగుతున్నాయి. నూతన గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేయించారు.

### చిరకాల వాంఛ నెరవేరుతున్నది



వాన పడితే వాగు ఉధృతికి పెరిగి దుబ్బకాల్వ-కొరటికల్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి తీవ్ర ఇబ్బంది పడేవాళ్లం. రోజులు తరబడి రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే కష్టాలు తప్పుతాయి. రెండు గ్రామాల చిరకాల వాంఛను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– కొండ కృష్ణయ్య, దుబ్బకాల్వ, మునుగోడు మండలం



వివాహ పరిచయ వేదికలో మాట్లాడుతున్న రవీంద్రచారి

# మన సంస్కృతిలో వివాహబంధం ఎంతో ముఖ్యమైంది

● విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీంద్రచారి

రామగిరి, అక్టోబర్ 8 : భారతీయ సంస్కృతిలో వివాహ బంధానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రచారి అన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండలోని విశ్వకర్మ భవనంలో ఆదివారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదికకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో వివాహ బంధాల వెతుకుటలో తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, సంస్థ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లాతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వధూవరుల ఫొటోలను స్క్రీన్‌పై చూపిస్తూ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. సేవా సంస్థ అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి పెండోట సోము, న్యాయవాది నామోజు లింగాచారి, విశ్వబ్రాహ్మణ మ్యారేజ్ బ్యూరో కన్వీనర్ పగిడిమర్రి వెంకటాచారి, సేవా సంస్థ సభ్యులు కూరెళ్ల వెంకటేశ్వర్లు, తరుణోజు భీష్మాచారి, బహురోజు రాఘవాచారి, శ్రీపాద కృష్ణామాచారి, కోల్లోజు ఓంకారాచారి, బ్రాహ్మాచారి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చిన వెంకట్‌రెడ్డి

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించాలి

● ఓయూ విశ్రాంత అధ్యాపకుడు వెంకట్‌రెడ్డి

చిట్యాల, అక్టోబర్ 8 : విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించాలని ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత అధ్యాపకుడు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిట్యాలలో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజ్ఞానంతో పాటు విద్యార్థులకు వినయం గురించి కూడా వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందన్నారు. అనంతరం 74 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ట్రస్మా మండలాధ్యక్షుడు ఎండీ జమీరుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముక్కాముల రామ్మోహన్, ఎంఈఓ నర్సింహ, అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, ఎండీ పయాసుద్దీన్, పోలోజు నాగేందర్, సుందర్‌రాజ్, గట్టు అలెగ్జాండర్‌రెడ్డి, శంకర్, శ్రీధర్, జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, గడ్డం విశ్వనాథ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## శరవేగంగా శాలిగౌరారం మార్కెట్

# కార్యాలయ నిర్మాణ పనులు



పూర్తికావొస్తున్న మార్కెట్ కార్యాలయ భవనం

శాలిగౌరారం, సెప్టెంబర్ 8 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నూతన కార్యాలయ భవనం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సకల వసతులతో త్వరలో అందుబాటులోకి రానుంది. గతంలో నిర్మించిన కార్యాలయ భవనం ఇరుకు గదులతో ఇబ్బందికరంగా ఉండేది. ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నూతన కార్యాలయ భవనం నిర్మించేందుకు గాను రూ.40లక్షలను మంజూరు చేయించారు. దాంతో పనులు చకచకా జరుగుతున్నాయి.

### ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు



భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. సమైక్యాంధ్ర పాలనలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి సబ్ మార్కెట్‌గా ఉన్న శాలిగౌరారం మార్కెట్‌ను ప్రత్యేక మార్కెట్‌గా ఏర్పాటు చేశారు. నూతన భవనంతో పాటు మరో రూ.10లక్షలతో షెడ్, మరమ్మతు పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

– మామిడి తేజస్వి, మార్కెట్ కమిటీ చైర్మన్ శాలిగౌరారం



యువకులకు క్రీడా సామగ్రి అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

● ఎంపీటీసీ ఆండాలు

వలిగొండ, అక్టోబర్ 8 : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని రీరక ఎంపీటీసీ పల్సం ఆండాలునర్సయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దుప్పెల్లిలో రాష్ట్రం ప్రభుత్వం అందించిన మంజూరు చేసిన క్రీడా సామగ్రిని క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధృడత్వం, మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదగోని శోభారాణి, మనిమిద్దె రాములు, కన్నెబోయిన పృథ్వీరాజ్, ఎర్ర నర్సయ్య, కన్నెబోయిన రాజేశ్వర్ పాల్గొన్నారు.




వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

రామన్నపేట, అక్టోబర్ 8 : లయన్స్ క్లబ్, ఇన్ఫినిటీ ఎడ్యుకేషన్ మైగ్రేషన్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, దాతలు తిమ్మాపురం మధుసూదన్‌రెడ్డి-సరళ, తిమ్మపురం సురేందర్‌రెడ్డి-దీప్తి, ఆడెపు రవి-సబితా, శ్రీనివాస్‌రెడ్డి-పూర్ణిమ దంపతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

నకిరేకల్, అక్టోబర్ 8 : నకిరేకల్ పట్టణానికి చెందిన కానుకుర్తి కవిత అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా.. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం రూ.20,200 ఆర్థిక సాయాన్ని బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేశ్, రాచమల్ల శ్రీను, శ్రీకాంత్, విజయ్, విఠల్, సైదులు, నర్సింహ పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధే లక్ష్యం

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 8 : మండల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తుక్కాపురంలో పాఠశాల అదనపు తరగతి గది, సీసీ రో డ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మామహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, శ్రీకృష్ణ యాదవ సం ఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు రాసాల శేఖర్, జనగాం మహేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.